ప్రజాశక్తి
బుధవారం 05 జులై 2023 5 కర్నూలు





సమస్యలు తెలుసుకుంటున్న గౌస్‌దేశాయి, నాయకులు

రైతులకు బీమా ఇవ్వడంలో విఫలం

-అన్ని పంటలకు పరిహారమివ్వాలి - ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

గత సంవత్సరం ఖరీఫ్ లో వేసి నష్టపోయిన అన్ని పంటలకు బీమా పరిహారం ఇవ్వాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ముందు ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో నష్టపోయిన రైతులతో ధర్నా చేశారు. ఈ ధర్నాకు ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎ. కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జి. రామకృష్ణ, జిల్లా నాయకులు జి.ఆంజనేయులు, మధుసూదన్, చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఖరీఫ్‌లో జిల్లాలో అత్యధిక భాగం సుమారు రెండు లక్షల 50 వేల హెక్టార్లలో పత్తి సాగు చేయగా మిగతా పంటలు మిరప టమేటా ఉల్లి కంది ఆముదం, సజ్జలు, వేరుశనగ, మొక్కజొన్న తదితర పంటలు సాగు చేశారు. వాతావరణం వల్ల ఖరీఫ్ పంటలు దిగుబడి రాలేదని, పంట నష్టపోయిన రైతులందరికీ అన్ని రకాల పంటలకు బీమా వచ్చే విధంగా చేస్తామని అధికారులు హామీ ఇచ్చారన్నారు. కానీ పరిహారం ప్రకటించిన జాబితాలో అత్యధికంగా వేసిన పత్తికి బీమా పరిహారం రాలేదంటే బీమా పరిహారం ఎలా తప్పులతడకగా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. పత్తికొండ ప్రాంతంలో టమాటా వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు వారికి పైసా కూడా రాలేదన్నారు. మొక్కజొన్న, కందులు, ఆముదం,మిరప పంట వేసిన రైతులకు బీమా పరిహారం రానే రాలేదన్నారు. అధికారులు గతంలో చెప్పిన ప్రకారం నష్టపోయిన రైతులందరికీ బీమా పరిహారం వచ్చేటట్లు కషి చేయాలన్నారు. లేని పక్షంలో ఈనెల 10న మండల ఎఒ కార్యాలయాలను ముట్టడి చేసి దిగ్బంధనం చేస్తామన్నారు. బీమా పరిహారము రాని రైతులందరూ పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసనను తెలపాలని వారు విజ్ఞప్తి చేశారు అనంతరం ధర్నా కొచ్చిన రైతులందరూ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయానికి వెళ్ళగా అక్కడ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి లేకపోవడం చేనేత ఎడి బాలవర్ధిరాజు కు రైతుల వ్యక్తిగత అర్జీలను అందజేశారు. బాలవర్ధిరాజు మాట్లాడుతూ మీ సమస్య న్యాయమైనది మా జిల్లా అధికారికి తెలియజేసి మీకు న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. రైతు నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, నగేష్, రంగప్ప, రాజు, దస్తగిరి, నిర్జూరు మాజీ సర్పంచి కృష్ణ, రైతులు నన్నూరు రోశన్న ,గొందిపర్ల రామకృష్ణ , బూడిదపాడు అక్బర్ వారితో పాటు వందలాది మంది రైతులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

బండిమెట్టలో సమస్యల తిష్ట

- మేయర్, కమిషనర్ పర్యటించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని 4వ వార్డు బండిమెట్ట ప్రాంతంలో మేయర్, కమిషనర్ పర్యటించి అక్కడి ప్రజల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో, వార్డు కార్యదర్శి షేక్షా అధ్యక్షతన సిపిఎం నాయకులు బృందం పర్యటించింది. సిపిఎం బృందానికి, ప్రజానీకం అనేక సమస్యలు వివరించారు. ముఖ్యంగా వీధులలో ప్రవహిస్తున్న మురుగు కాలువలు , చెత్త, చెదారం, నాడు నేడు కింద జరుగుతున్న పనుల అలసత్వంపై సిపిఎం బందానికి ఫిర్యాదు చేశారు. ఇంటి , చెత్త పన్నులు, గ్యాస్ ధరలు, కరెంట్ చార్జీలపై ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైన నిప్పులు చెరిగారనివారు తెలిపారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు, మొహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ బండి మెట్ట ప్రాంతమంతా సమస్యలతో సతమతమౌతుందని అన్నారు. తక్షణమే నగరపాలక సంస్థ కమిషనర్, మేయర్లు పర్యటించాలని డిమాండ్ చేశారు. స్థానిక సమస్యల పరిష్కరించడంలో నగరపాలక సంస్థ ఘోరంగా విఫలమైందన్నారు. ఎక్కడ చూసినా కాలువలు నిండి, పొర్లుతున్నాయని పట్టించుకోనే నాథుడే లేడని అన్నారు. కరెంటు బిల్లులను చూపించి గతంలో రూ.200 , రూ.250 వచ్చే కరెంటు బిల్లు నేడు రూ.800 నుండి రూ.వెయ్యి వస్తుందని చెప్పారన్నారు. సిపిఎం పార్టీగా తమ వంతుగా, ఎక్కడి సమస్యలు అక్కడ పరిష్కారం కోసం ప్రభుత్వాలపైన, అధికారుల పైన ఒత్తిడి తీసుకొస్తామని హామీ ఇచ్చారు.సిపిఎం వార్డు నాయకులు,నూర్‌బాషా,మద్దిలేటి, అబ్దుల్లా,రాజు, తదితరులు పాల్గొన్నారు. నగరంలోని ఆయా వార్డులో నాయకులు పర్యటించారు.

అల్లూరికి కలెక్టర్ నివాళి



నివాళులర్పిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో అల్లూరి సీతారామరాజు 125వ జయంతిని నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పూలమాలవేసి పుష్పాంజలి అర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన్యం వీరుడైన అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత కలిగి ఉండాలన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని దేశ సేవలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలన్నారు. చరిత్రను విద్యార్థులు అంతా తప్పకుండా తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎస్.శ్రీనివాస కుమార్, డిబిసిడబ్ల్యుఒ వెంకటలక్ష్మి , అధికారులు ప్రజా సంఘాల ప్రతినిధులు, లంబాడీ హక్కుల పోరాట సంఘం నాయకులు ఆర్. కైలాస్ నాయక్, రాష్ట్ర నాయకులు యోగేష్ నాయక్, టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రప్ప, డివిఎంసి సభ్యులు వైహెచ్ ఎరుకల రాజు ,సాయిప్రసాద్ ,వివిధ కులసంఘాల నాయకులు తదతరులు పాల్గొన్నారు.

అల్లూరి మహోజ్వల శక్తి : సుభాష్ చంద్రబోస్

కర్నూలు కార్పొరేషన్ : భారత స్వాతంత్ర చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మద్దూర్ సుభాష్ చంద్రబోస్ అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి అల్లూరి సీతారామరాజు 125వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మద్దూరు సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ సీతారామరాజు పోరాట పటిమను వివరించారు. లైబ్రేరియన్ పెద్దక్క, అసిస్టెంట్ లైబ్రేరియన్ వి.గోవిందరెడ్డి, ఎస్.బాష, ఈశ్వరమ్మ తదితర ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.

బహుళ ప్రయోజనాల భవనాలను పూర్తి చేయాలి

- కలెక్టర్ సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



మాట్లాడుతున్న కలెక్టర్

బహుళ ప్రయోజనాల నిర్మాణాల భవనాలు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం బహుళ ప్రయోజనాల గోదాముల నిర్మాణ పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా నిర్మిస్తున్న బహుళ ప్రయోజనాల గోదాంలకు సంబంధించి మొదటి విడతలో 95, రెండవ విడతలో 10, మూడవ విడతలో 40 మంజూరు చేశారన్నారు. మొదటి విడతకు సంబంధించి 95 మంజూరు కాగా వాటిలో కేవలం 8 మాత్రమే పూర్తి చేశారన్నారు. మిగితా 87 పెండింగ్‌లో ఉన్న వాటిని ఆగస్టు 15నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిపై రెండు రోజులకు ఒకసారి నివేదికను జాయింట్ కలెక్టర్‌కు అందజేయాలన్నారు. రైతులు పండించిన పంట ఉత్పత్తులను తూకం వేసుకునేందుకు గాను వారికి మంజూరు చేసిన 95 ఎలక్ట్రానిక్ కాటాలు అందజేశామన్నారు. సమావేశంలో డిసిఒ రామాంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, జిల్లా హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు, మార్కెటింగ్ ఇంజనీర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

సాగు భూములకు, గుడిసెలకు పట్టాలివ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు నారాయణ తదితరులు

కర్నూలు రెవిన్యూ డివిజన్ పరిధిలోని పేదల సాగు చేసుకుంటున్న భూములకు, గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి.నారాయణ అన్నారు. మంగళవారం కర్నూలు రెవిన్యూ డివిజన్ అధికారి హరి ప్రసాద్‌కు కెవి.నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కె. వెంకటరాముడు, మండల నాయకులు పిబి.ఉషనయ్య, డి.రాఘవేంద్రలతో కూడినబృందంతో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పేదల సాగు భూములకు , గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలి ఇవ్వాలని కోరారు. కర్నూలు మండలంలో గొందిపర్ల గ్రామంలోని సిప్పర్ హౌస్ కాలనీ పేదలకు పట్టాలు ఇవ్వాలని, పసుపులలో గుడిసెలు కూల్చివేసిన చోటనే పేదలకు స్థలాలు ఇచ్చి పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలనికోరారు, లేని పక్షంలో పసుపలలో 70/5 సర్వే నంబర్లు గుడిసెలు వేసుకున్న పేదల కోసం రెవిన్యూ అధికార యంత్రాంగం అండగా ఉండి పేదలకు గుడిసెలు వేయించాలని వారు అన్నారు. ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ వచ్చినప్పుడు ఇది బండభూమి ఇది పేదలకు హక్కు అని నేను అండగా ఉంటానని కూడా హామీ ఇచ్చారన్నారు. అది పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్‌డిఒ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఇచ్చిన వినతి పత్రంలోని డిమాండ్లను పరిశీలించి ఖచ్చితంగా పేదలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం సమర్పించిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు జగదీష్, జి గోపాల్, వందనమయ్య, సుందర్ రాజు ఉన్నారు.

కర్నూలు హాస్పిటల్ : మండలంలో సాగు చేస్తున్న ప్రజలకు భూ పంపిణీ చేపట్టాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగన్న డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సాగు భూములను పేదలకు పంచాలని ఎమ్మార్వో కార్యాలయం ముందు సంఘం మండల అధ్యక్షుడు చాంద్ భాషా అధ్యక్షతన నిరసన తెలియజేసి తహశీల్దార్ శివప్రసాద్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. బి.నాగన్న, రైతు సంఘం మండల అధ్యక్షులు చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ జి.రంగస్వామి సంఘం మండల నాయకులు సలాం బాష, మాసుంబాష, బషీర్ రైతులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న నాయకులు



మాట్లాడుతున్న టిడిపి అధ్యక్షుడు బిటి.నాయుడు

జగన్‌ది అరాచక పాలన : బిటి నాయుడు

ప్రజాశక్తి-తుగ్గలి

రాష్ట్రంలో వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అరాచక పాలనను తలపిస్తుందని టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి.నాయుడు అన్నారు. మంగళవారం జొన్నగిరి గ్రామంలో బస్సు యాత్ర నిర్వహించారు. గతంలో చంద్రబాబు ప్రారంభించిన శిలాఫలకాల దగ్గర నాయకులు సెల్ఫీ దిగారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిటి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజల సొమ్మును దోచుకుంటున్నారన్నారు. పాదయాత్రలో చెప్పిన హామీలన్నీ నెరవేర్చకపోవడం విచారకరమన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్ అని చెప్పి ఈఏడాది ఒక్కనోటిఫికేషన్ కూడా ఇవ్వలేదన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రం ఆర్థికంగా దెబ్బతినడమే మే కాక నిరుద్యోగ సమస్య తీవ్ర రూపం దాలుస్తుందన్నారు. మాజీ మంత్రి కెఇ. ప్రభాకర్, టిడిపి పత్తికొండ నియోజకవర్గం ఇన్చార్జికెఇ.శ్యాంబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకటరాముడు, ఎస్‌టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటపతి, మాజీ ఎంపిపి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర నాయకులు తిమ్మయ్య చౌదరి, సర్పంచి ఓబులేసు, త్రిమూర్తులు, తిరుపాలు నాయుడు, శివ రాముడు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధికి రూ.10వేల కోట్లు ఇవ్వాలి

26 నుంచి 31 వరకు సిపిఎం మహా పాదయాత్ర

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గౌస్‌దేశాయి

కర్నూలు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించి వలసలు ఆపేందుకు జిల్లా సమగ్రాభివృద్ధి కోసం రూ.పదివేల కోట్లు కేటాయించాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. అందుకోసం మహా పాదయాత్ర ఈనెల 26 నుంచి 31 వరకు నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లాకార్యదర్శి డి.గౌస్ దేశాయ్ తెలిపారు. మంగళవారం కర్నూలు సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాల విభజన తర్వాత ప్రాజెక్టులు, భారీ పరిశ్రమలు, ఆధ్యాత్మిక కేంద్రాలు లేకుండా వెనుకబడిన జిల్లాల్లో కర్నూలు ఒకటని అన్నారు. టిడిపి తరపున లోకేష్ యువదళం, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర పాదయాత్రలు చేసినప్పటికీ ప్రధాన సమస్యలు అజెండాగా తీసుకోలేదని అన్నారు. వైసిపి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందిదన్నారు. నాలుగేళ్లవుతున్నా ఏ ఒక్క ప్రాజెక్టు నిర్మించలేదన్నారు. 2006, 2009, 2018, సంవత్సరాలలో సిపిఎం జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పాదయాత్రలు చేసిందన్నారు. ఆ సందర్భంగా నివేదికలు తయారు చేసే ప్రభుత్వానికి అందజేయగా టిడిపి ప్రభుత్వం జిఒలు చేసి నిధులు విడుదల చేసిందని, కర్నూలు జీవనాడి అయిన వేదవతి ప్రాజెక్టుకు 53 జిఒను విడుదల చేసి రూ.1900 కోట్లు విడుదల చేసిందన్నారు. 2019 జనవరిలో గుండ్రేవుల, ఆర్‌డిఎస్ రైట్ కెనాల్‌కు ఉత్తర్వులిచ్చారన్నారు. నిధులు మాత్రం విడుదల చేయలేదని చెప్పారు. గుండ్రేవుల సర్వేలతోనే నిలిచిపోయిందని, ఆర్డీఎస్ తవ్వకం కోసం హంద్రీనీవాకు రూ.4 కోట్లు కావాలని, ఉపాధి లేక జిల్లాలో గత సంవత్సరం ఐదు లక్షల మంది వలసలు పోయారన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.8 వేల కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వం నిధులు కేటాయించి పత్తికొండ ప్రాంతంలో టమోటా జ్యూస్, సాస్ ఫ్యాక్టరీలను, రైతులు పండించిన పంటలు నిలువ ఉంచుకోవడానికి కోసం మండలానికి ఒకశీతల గిడ్డంగిని నిర్మించినట్లయితే పత్తికొండ ప్రాంతవాసులకు ఉపాధి లభిస్తుందని, ఆత్మహత్యలు నివారించవచ్చాన్నారు. హంద్రీనీవాను వెడల్పు చేసి పంట కాలువలు తీసినట్లయితే 40 వేల క్యూసెక్కుల నీటిని 106 చెరువులకు నింపవచ్చన్నారు. పెండింగులో ఉన్న ఎత్తిపోతల పథకాలు అన్నింటిని సంవత్సరంలోగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోడ్ల నిర్మాణాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని, మండలాలతో అనుసంధానం చేసి రోడ్లు వేయాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యరంగానికి నాలుగేళ్లలో రూ.100 కోట్లు కూడా విడుదల చేయలేదని, ఎయిమ్స్ తరహాలో కర్నూలు సర్వజన వైద్యశాలను అభివృద్ధి చేయాల్సింది పోయి, రాయలసీమ ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో వైద్యశాల మంగళగిరికి తరలి వెళ్ళిందన్నారు. వైద్యం కోసం రూ.వెయ్యి కోట్లు విడుదల చేయాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరారు. యువతకు ఉపాధి కోసం ఓర్వకల్లులో ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేస్తామని చెప్పడం తప్ప అమలుకు నోచుకోవడం లేదన్నారు. రాయలసీమ, ఉర్దూ యూనివర్సిటీలు ఉన్నా నిధులు కేటాయించకుండా, పోస్టులు భర్తీ చేయకుండా విద్యార్థులు విద్యను ఎట్లా అభ్యసిస్తారని ప్రశ్నించారు. జిల్లా కేంద్రం నుండి రాజధాని అమరావతికి రోడ్డు,రైలు మార్గాలు వేసి, కర్నూల్ నుండి అమరావతికి రెగ్యులర్ రైలు నడపాలన్నారు. రైల్వే వ్యాగన్ వర్క్ షాప్‌ను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆదోని, ఎమ్మిగనూరులలో టెక్స్‌టైల్ పార్కులను నిర్మించాలన్నారు. సమస్యల పరిష్కారానికి సిపిఎం దశలవారి ఆందోళనలలో భాగంగా ఈనెల 10 వరకు గ్రామాల్లో, వార్డులలో పర్యటించి స్థానిక సమస్యలను గుర్తించి సచివాలయాల్లో వినతి పత్రాలు ఇస్తామన్నారు. రెండో దశలో 11,12,13 తేదీల్లో కరపత్రాలు వేసి అన్ని నియోజకవర్గాలలో ఆరుజీపు జాతాల ద్వారా ప్రచారం చేయనున్నామన్నారు. 3వ దశలో ఈనెల 26 నుండి 30 వరకు మహాపాదయాత్ర ఆదోని నుండి కర్నూలు వరకు 500 మంది ఎర్రచొక్కా కార్యకర్తలు పాదయాత్ర చేస్తారని తెలిపారు. జులై 31న 5000 మందితో కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు సిపిఎం కేంద్ర నాయకులు వస్తారని తెలిపారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్. రాధాకృష్ణ, జి.రామకృష్ణ. కెవి. నారాయణ లు పాల్గొన్నారు.



రోడ్డుపై పడిన గోతులను చూపుతున్న సిపిఎం నాయకులు

శిధిలావస్థలో కల్లూరు వక్కెర వాగు బ్రిడ్జి

ప్రాణనష్టం జరగక ముందే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి: సిపిఎం

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

కల్లూరు వక్కెర వాగు బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుందని అక్కడ ప్రాణ నష్టం జరగకముందే కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం ప్రతినిధి బృందం 33 వార్డు కల్లూరులో పర్యటించి పలు సమస్యలను గుర్తించారు. పర్యటనలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె.సుధాకరప్ప, కార్యదర్శి జె.శ్రీనివాసులు, ఎ.గోవిందు, జిఎస్.రాము, సూర్య నారాయణ, మధు, ఎం.రాజు పాల్గొన్నారు. కె.సుధాకరప్ప, కార్యదర్శి జె.శ్రీనివాసులు మాట్లాడుతూ కల్లూరు వక్కెర వాగు బ్రిడ్జి పురాతన కాలంలో నిర్మించారని ప్రస్తుతం ఈ బ్రిడ్జి శిధిలావస్థకు చేరుకున్నదని బ్రిడ్జి కింద దిమ్మెలు పూర్తిగా దెబ్బతిన్నాయని, బ్రిడ్జి పైన గుంతలు ఏర్పడ్డాయని ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి ఉన్నదని తెలిపారు. వర్షం వచ్చి వక్కెర వాగు పొంగితే బ్రిడ్జి కూలిపోయే ప్రమాదం ఉందని, దీని వల్ల ప్రాణనష్టం జరగక ముందే అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. పంప్ హౌస్ నుండి కృష్ణానగర్‌కు మంచి నీటిని సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్ కల్లూరు సర్వీస్ రోడ్డు రామిరెడ్డి గుడికి వెళ్ళే రోడ్డు ప్రక్కన మురికి కాలువలో వెళ్లిన పైప్‌లైన్ పగిలి నీరు వృధాగా పోతున్నదని మురుగు కాలువ నీరు అందులో కలుస్తున్నా వార్డు సచివాలయం దగ్గరలో ఉన్న అక్కడ ఉన్న అధికారులు ఏమాత్రం పట్టించుకునే పరిస్థితిలో లేరని తెలిపారు. వెంటనే పైపు మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించిపై సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న కార్పొరేటర్ పద్మలతారెడ్డి

జగనన్న సురక్షలో 41వ సచివాలయం ఫస్ట్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగరంలోని 17వ వార్డు లక్ష్మి గార్డెన్స్ 41వ సచివాలయం ద్వారా జిల్లాలోనే అతి ఎక్కువ 900 మందికి పైగా సర్టిఫికెట్స్ అప్లయ్ చేసుకొని వాటిని నాలుగు రోజుల్లోనే దరఖాస్తుదారులకు అందజేసి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచిందని ఆవార్డు కార్పొరేటర్ కైప పద్మలత రెడ్డి అన్నారు. ప్రజలు ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు సిఎం జగన్ మోహన్‌రెడ్డికి , ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్‌కు, కార్పొరేటర్ కైప పద్మలత రెడ్డికి, సచివాలయం సిబ్బందికి వాలంటీర్లకు సచివాలయ పరిధిలోని ప్రజలు దన్యవాదాలు తెలిపారు.

సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

ఓర్వకల్లులో రూ.5.54 కోట్లతో అభివృద్ధి చేసిన 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఓర్వకల్ మండలంలోని కాల్వ గ్రామ పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఆయా పత్రాలను అదే సమయంలో ఎమ్మెల్యే సంబంధిత అధికారులు సమక్షంలోనే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల జడ్‌పిటిసి రంగనాథ్ గౌడ్, ఎంపిపి తిప్పన్న, ఓర్వకల్లు సర్పంచ్ తోట అనూష, కర్నూలు నగర మార్కెట్ యార్డ్ చైర్మన్ మీదివేముల ప్రభాకర్ రెడ్డి, కర్నూలు డిఎంబి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, ఓర్వకల్ మండల జెసిఎస్ కన్వీనర్ లోటర్‌బాష, వైద్య సిబ్బంది, తహశీల్దార్, ఎంపిడిఒ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కొత్తకోటలో పర్యటించిన ఎమ్మెల్యే సుధాకర్

ప్రజాశక్తి- సి బెళగల్

మండలంలోని కొత్తకోటలో కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ మంగళవారం ప్రభుత్వ పథకాల పర్యవేక్షణ చేపట్టారు. సచివాలయంలో పథకాల పని తీరును పరిశీలించి సేవలు సకాలంలో అందుతున్నాయా లేదా ప్రజలను అడిగితెలుసుకున్నారు. అమ్మవడి, సురక్ష పథకంలో ప్రత్యేక దృష్టి సారించి అర్హులకు పథకాలు అందేలా శ్రద్ధతో పనిచేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడైన లబ్ధిదారునికి చేరవేయడానికి కృషి చేస్తుందని తెలిపారు. జగనన్న సురక్షతో మరిన్ని సదుపాయాలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కార్యాకర్తలు పాల్గొన్నారు.



గోనెగండ్లలో కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

జిల్లా సమగ్రాభివృద్ధికి చేపట్టే

ఉద్యమంలో భాగస్వాములు కండి

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆనంద్‌బాబు

ప్రజాశక్తి - గోనెగండ్ల

కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో నెల రోజులపాటు చేపట్టే ఉద్యమంలో ప్రజలు భాగస్వాములు కావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.ఆనంద్‌బాబు కోరారు. మంగళవారం గోనెగండ్లలో దండు ఖాజా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్‌బాబు మాట్లాడారు. పాలక పక్షాలు ప్రజల సమస్యలపైనా, ప్రాంతాల అభివృద్ధిపైనా దృష్టి పెట్టేలా ఉద్యమాన్ని నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ ప్రజా ఉద్యమంలో అన్ని తరగతుల ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. మండలంలోని గ్రామాల్లో ఉన్న ప్రజా సమస్యలను ప్రధాన అజెండా చేయడంలో భాగంగా జులై 5 నుంచి 14 వరకు సర్వేలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమస్యలను సచివాలయాల దృష్టికి తీసుకెళ్తామన్నారు. 15 నుంచి 20 దాకా జీపుజాతాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపి, 26 నుంచి 31 వరకు వందలాది మందితో ఆదోని నుంచి కర్నూలు కలెక్టరేట్ వరకు మహా పాదయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. నీటి కోసం, నిధుల కోసం, వెనుకబడిన ప్రాంత అభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో నెలరోజుల పాటు నిర్వహించే ఈ ప్రజా ఉద్యమంలో అందరూ భాగస్వామ్యమై జయప్రదం చేయాలని కోరారు. అనంతరం జిల్లాలో నిర్వహించే మహా పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. మండల నాయకులు కరుణాకర్, దేవేంద్ర, దేవదాసు, మారేష్ పాల్గొని మాట్లాడారు. **నందవరం** మండలం రాయచోటి గ్రామంలో స్వామిదాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సి.గురుశేఖర్, జిల్లా నాయకులు రంగప్ప, మండల నాయకులు దేవపుత్ర, మల్లన్న, దస్తగిరి, దేవదాసు, శ్రీరాములు పాల్గొన్నారు.

చేనేతలకు రుణాలందించాలి

- వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి గురుశేఖర్



సమావేశంలో మాట్లాడుతున్న గురుశేఖర్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

చేనేతలందరికీ రుణాలు అందజేయాలని వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి సి.గురుశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం చేనేత పట్టణ కమిటీ సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. చేనేత సంఘం నాయకులు భరణి, కాలప్ప, టైలర్ లక్ష్మణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గురు శేఖర్, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.లక్ష్మన్న, జిల్లా కార్యదర్శి కె.రాజు మాట్లాడారు. చేనేత కార్మికులకు పూచీకత్తు లేకుండా రూ.లక్ష బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరారు. మూడు సెంట్ల స్థలమిచ్చి ఇల్లు నిర్మించాలని, అర్హత ఉన్న చేనేత కార్మికులకు పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేనేత పని కల్పిస్తున్న మాస్టర్ వీవర్లకు కూడా వారి స్తోమతను బట్టి రూ.20 లక్షల వరకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరారు. పట్టు, నూలు, జరీ రంగులపై జిఎస్‌టి తొలగించాలని తెలిపారు. సిఐటియు నాయకులు రాముడు, జిపి.వీరన్న పాల్గొన్నారు.

శ్రీకృష్ణ దేవాలయ నిర్మాణానికి జడ్‌పిటిసి విరాళం

ప్రజాశక్తి - చిప్పగిరి



విరాళం అందజేస్తున్న జడ్‌పిటిసి విరుపాక్షి

హోళగుంద మండలం ముద్దటమ్మాగి గ్రామంలో శ్రీకృష్ణ దేవాలయ నిర్మాణానికి చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి రూ.50 వేల విరాళం అందజేశారు. శ్రీకృష్ణ నూతన దేవాలయ నిర్మాణం చేపడుతున్న నేపథ్యంలో మంగళవారం ఆ గ్రామ యాదవ సంఘం పెద్దలు జడ్‌పిటిసి విరుపాక్షిని శ్రీకృష్ణ నూతన దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. వారి కోరిక మేరకు విరుపాక్షి స్పందిస్తూ రూ.50 వేల విరాళం అందజేశారు. చరిత్రలో నిలిచే దేవాలయ నిర్మాణాలకు తనవంతు సహాయం ఎప్పటికీ ఉంటుందని జడ్‌పిటిసి తెలిపారు. మున్ముందు కూడా తన సహాయ, సహకారాలు అందిస్తానని వారికి భరోసా ఇచ్చారు. వెంటనే స్పందించిన విరుపాక్షికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. యాదవ సంఘం నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.

సాగులో ఉన్న ప్రతి రైతుకూ పట్టాలివ్వాలి

- అసైన్‌మెంట్ కమిటీని పునరుద్ధరించి రెగ్యులర్‌గా సమావేశాలు నిర్వహించాలి

- వ్యకాస ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలో పేదలు సాగు చేసుకున్న ప్రభుత్వ భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్ డిమాండ్ చేశారు. భూమిలేని నిరుపేదలకు భూమి పంచాలని అసైన్‌మెంట్ కమిటీని



దేవనకొండలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పునరుద్ధరించి రెగ్యులర్‌గా సమావేశాలు జరపాలని తెలిపారు. మంగళవారం వ్యకాస జిల్లా కమిటీ పిలుపు మేరకు దేవనకొండలో వ్యకాస మండల అధ్యక్షులు పల్లెదొడ్డి నాగేష్ అధ్యక్షతన తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వ్యకాస జిల్లా అధ్యక్షులు వీరశేఖర్, మండల ఉపాధ్యక్షులు యూసుఫ్ బాషా, సిఐటియు మండల కార్యదర్శి అశోక్ మాట్లాడారు. మండలంలో చాలామంది పేదలు ప్రభుత్వ భూముల్లో, తమ పొలాల పక్కన భూములను సాగు చేసుకుంటున్నారని తెలిపారు. వారందరికీ పట్టాలు ఇవ్వాలని కోరారు. ఇప్పటికే చాలామంది తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకున్నా పట్టాలివ్వడంలో ఆలస్యం చేస్తున్నారని విమర్శించారు. ఆ రైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలో భూమిలేని నిరుపేదలను గుర్తించి ప్రతి కుటుంబానికీ రెండెకరాల భూమి పంచాలని కోరారు. గతంలో అసైన్‌మెంట్ కమిటీ ఉండేదని, అసైన్‌మెంట్ కమిటీ ద్వారా భూములను సాగు చేసుకుంటున్న పేదలను గుర్తించి పట్టాలిచ్చే వారని తెలిపారు. అసైన్‌మెంట్ కమిటిని ఎత్తివేయడం, కేవలం అధికారులతోనే సమావేశాలు నిర్వహించి లబ్ధిదారులను గుర్తించడంలో విఫలమవుతున్నారని చెప్పారు. గతంలో ఉన్న మాదిరిగా రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలతో అసైన్‌మెంట్ కమిటీనీ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సీనియర్ నాయకులు పల్లె దొడ్డి తిమ్మప్ప, మహేంద్ర, మహేష్, రాయుడు, నరసప్ప, వీరన్న పాల్గొన్నారు. **ఆస్పరిలో** జూనియర్ అసిస్టెంట్ నబిరసూల్‌కు వినతిపత్రం అందజేశారు. వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణ, వ్యకాస మండల అధ్యక్షులు మహానంది, రైతుసంఘం మండల కార్యదర్శి రంగస్వామి, అధ్యక్షులు మధు రెడ్డి, నాయకులు మాణిక్యప్ప, అనిమేష్, కుమార్ పాల్గొన్నారు.



కంప్యూటర్ నేర్పించాలి

- సబ్ కలెక్టర్ తనిఖీలు

ప్రజాశక్తి - ఆదోని

విద్యార్థులకు కంప్యూటర్ నేర్పించాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని విజయభాస్కర్ రెడ్డి నగర్‌లో ఉన్న కస్తూరిబా గాంధీ ఒకేషనల్ జూనియర్ కళాశాలను ఆయన తనిఖీ చేశారు. తరగతి గదులను, పరిసరాలను, ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం కంప్యూటర్ నేర్చుకున్న వారికి మంచి అవకాశాలు వస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులను, ప్రహరీ పనులను పూర్తి చేయాలని ఎంఇఒ శివ రాముడును ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా, నాణ్యమైన ఆహారం అందించాలని కళాశాల ప్రిన్సిపల్ బి.అంజలీదేవికి సూచించారు. మండల సర్వేయర్ రమణ, విఆర్‌ఒ రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

'కడివెళ్ల'లో ఉచిత పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

మండలంలోని కడివెళ్ల గ్రామంలో గొర్రెలకు, మేకలకు మంగళవారం ఉచిత వైద్యం శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడారు. మండలంలోని కడివెళ్ల గ్రామంలో ప్రధానమంత్రి కృషి సించాయి యోజన 2.0 పథకం కింద గొర్రెలకు, మేకలకు ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. అనారోగ్యంగా ఉన్న గొర్రెలు, మేకలకు చికిత్స అందించి ఉచిత మందులు ఇచ్చినట్లు చెప్పారు. విఎల్ఒ వైకుంఠ వాసులు, వాటర్‌షెడ్ టిఒ శివ, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.



గొర్రెలకు, మేకలకు వైద్యం చేస్తున్న డాక్టర్ అశోక్ కుమార్

ఎకరాకు రూ.15 వేల నష్టపరిహారమివ్వాలి

- ఎపి రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి-ఆలూరు

గతేడాది ఖరీఫ్‌లో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.15 వేల పరిహారం ఇవ్వాలని ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.హనుమంతు, మండల కార్యదర్శి ఈరన్న డిమాండ్ చేశారు. మంగళవారం ఆలూరులోని రైతుభరోసా కేంద్రంలో అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 2022వ సంవత్సరంలో నష్టపోయిన రైతులకు వచ్చిన బీమా పరిహారాన్ని నామమాత్రంగా విడుదల చేశారన్నారు. గతేడాది అతివృష్టి, అనావృష్టి, నకిలీ పత్తి విత్తనాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.1300 ఇవ్వడం అన్యాయమని తెలిపారు. ఒక్కో రైతు ఎకరాకు రూ.20 వేలు నష్టపోతే, ఒక్కో మండలంలో ఒక్కో రకంగా పరిహారం ఇవ్వడం సరికాదన్నారు. రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకునే నాయకులు ఆచరణలో విస్మరించారని తెలిపారు. వెంటనే నష్టపోయిన ప్రతి రైతుకూ, ప్రతి పంటకూ ఎకరాకు రూ.15 వేలు బీమా పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులను సమీకరించి పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సిఐటియు మండల నాయకులు తిమ్మప్ప, రైతు సంఘం నాయకులు పరమేష్ గౌడ్, రామయ్య, శీను, శివ, సుంకప్ప, అంజి, సురేష్ పాల్గొన్నారు. **ఆస్పరిలో** ఎంపిఇఒ అనిల్‌కు వినతిపత్రం అందజేశారు. రైతు సంఘం మండల కార్యదర్శి రంగస్వామి, అధ్యక్షులు మధు రెడ్డి, నాయకులు మాణిక్యప్ప, బాలకృష్ణ, అనిమేష్, మల్లికార్జున, మహానంది, హనుమంతు, రామాంజనేయులు, రంగన్న పాల్గొన్నారు.



ఆలూరులో వినతిపత్రం అందజేస్తున్న రైతుసంఘం నాయకులు

డీఎస్పీ కార్యాలయాన్ని ముట్టడించిన న్యాయవాదులు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలో న్యాయవాదిపై జరిగిన దాడికి నిరసనగా ఆదోని కోర్టు నుంచి డీఎస్పీ కార్యాలయం వరకు న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డీఎస్పీ బంగ్లాను ముట్టడించారు. త్రీ టౌన్ ఎస్ఐ జయశేఖర్, కౌతాళం అగ్రికల్చర్ అధికారి శేషాద్రిపై, ఇతర కానిస్టేబుళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసే వరకు డీఎస్పీ బంగ్లాను వదిలి వెళ్లేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. పోలీసులు జోక్యం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ నరసింహ రాజు మాట్లాడారు. క్రైం నెంబర్ 56, 57 కేసులుగా నమోదు చేస్తామని హామీ ఇవ్వడంతో న్యాయవాదులు నిరసన విరమించారు. అంతకుముందు న్యాయవాదులు సిఐ నరసింహ రాజు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సిఐలు విక్రమ్ సింహ పార్థసారథి జోక్యం చేసుకొని ఇరువురికి నచ్చ చెప్పారు. బార్ అసోసియేషన్ నాయకులు అనితా బాయి, సునీత, సావిత్రి, సీనియర్ న్యాయవాదులు మన్సూర్ అహ్మద్, బషీర్ అహ్మద్, వైఆర్.మల్లికార్జున, విరుపాక్షి రెడ్డి, తబ్రేజ్, హాజీ, నాగేంద్రయ్య, తిమ్మయ్య, సురేంద్ర, వీరేష్, చంద్రయ్య, రాజేంద్ర ప్రసాద్, హుస్సేన్ సాని, భాస్కర్ ఉన్నారు.

ఆలూరు : ఆదోని న్యాయవాది కల్యాణ్ రెడ్డిపై దౌర్జన్యం చేసి తప్పుడు కేసులు పెట్టడం పోలీసులకు తగదని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఎఎల్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.సురేంద్ర కుమార్, ఆలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. పోలీసుల దాడులకు వ్యతిరేకంగా కోర్టు ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆదోని న్యాయవాది కల్యాణ్ రెడ్డిపై దౌర్జన్యానికి పాల్పడి, అక్రమ కేసులు పెట్టిన 3వ పట్టణ పోలీసులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులపై జరుగుతున్న దాడులను, అక్రమ కేసులను అరికట్టేందుకు న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. చనిపోయిన న్యాయవాదుల కుటుంబాలకు ఇవ్వాల్సిన డెత్ బెనిఫిట్ మ్యాచింగ్ గ్రాంట్ బకాయి రూ.30 కోట్లు విడుదల చేయాలని కోరారు. మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు రూ.10 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 35 ఏళ్లు నిండిన న్యాయవాదులందరికీ వెల్ఫేర్ ఫండ్ అవకాశం కల్పించాలని కోరారు. జూనియర్ న్యాయవాదులకు లా నేస్తం ప్రతినెలా తప్పకుండా ఇవ్వాలని తెలిపారు. న్యాయవాదుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయించిందని, ఇప్పటివరకు రూ.30 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందని విమర్శించారు. మిగిలిన రూ.70 కోట్లను తక్షణమే విడుదల చేయాలని కోరారు. న్యాయవాదులు వాయుజీవోత్తమ రావు, కె.సిద్ధప్ప, సి.ప్రవీణ్ కుమార్, రంగప్ప, ఆర్.షేక్షావలీ, రాజగోపాల్ నాయుడు, వీరేష్, ఈరన్న రావు, చాంద్ బాషా, ప్రసాద్ రావు, నాగేంద్ర, షాకీర్, రాజేష్ పాల్గొన్నారు.



ఆదోనిలో ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు



ఆలూరు కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు



సకాలంలో పంట రుణాలు పొందండి

- బెల్డోన సహకార సంఘం అధ్యక్షులు మల్లికార్జున

ప్రజాశక్తి - చిప్పగిరి

పంట రుణాలు పొందాలనుకున్న ప్రతి రైతూ బెల్డోన సహకార సంఘంలో చేరి సకాలంలో పంట రుణాలను పొందవచ్చని బెల్డోన సహకార సంఘం అధ్యక్షులు ఉనేబాద్ మల్లికార్జున తెలిపారు. మంగళవారం చిప్పగిరిలోని బెల్డోన సహకార సంఘం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సహకార సంఘంలో సిబ్బంది కూడా రైతులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. రైతులకు తగిన ప్రోత్సాహం ఇచ్చి సకాలంలో పంట రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉంటారన్నారు. పంట రుణాలు పొందిన ప్రతి రైతూ సకాలంలో అప్పు కడితే సున్నా వడ్డీ, తీసుకున్న రుణం పెంచుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. రెన్యువల్ చేసుకున్న రైతులు దాదాపు 50 శాతం పూర్తి చేసుకున్నారన్నారు. సహకార సంఘంలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు పొందవచ్చన్నారు. సహకార సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. వైసిపి కన్వీనర్, సొసైటీ డైరెక్టర్ ఏరూరు రంగస్వామి పాల్గొన్నారు.

'బావికి కంచె ఏర్పాటు చేయాలి'

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని ఎస్‌కెడి కాలనీ 21వ వార్డు సచివాలయం పక్కన ఉన్న బావికి కంచె ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, నాయకులు వీరేష్, వెంకటేష్, శ్రీనివాసులు, రామానాయుడు, నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం సచివాలయం పక్కన ఉన్న బావిని పరిశీలించి సచివాలయ సెక్రటరీలు నాగలక్ష్మి, వీరాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సచివాలయం పరిధిలో మహాత్మ గాంధీ నగర్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు నాడు-నేడు పనుల కింద ప్రహరీ నిర్మించాలని కోరారు. ఎస్‌కెడి కాలనీలో ఉన్న పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని, శివ శంకర్ నగర్‌లో పెద్ద కాలువలో సిల్టు తొలగించాలని డిమాండ్ చేశారు. ఎస్‌కెడి కాలనీలో ప్రధాన రోడ్లలో వీధిలైట్లు వేయాలని కోరారు.

'జగనన్న సురక్ష' ప్రతి కుటుంబానికీ రక్ష

- ఎంపిపి అమ్రేష్

ప్రజాశక్తి - కౌతాళం

'జగనన్న సురక్ష' ప్రతి కుటుంబానికీ రక్ష అని కౌతాళం ఎంపిపి అమ్రేష్ తెలిపారు. మంగళవారం మండలంలోని వల్లూరు, కుంబాలనూరు గ్రామ సచివాలయాల్లో 'జగనన్న సురక్ష' నిర్వహించారు. లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. వైసిపి వల్లూరు నాయకులు మరేగౌడు, ఎంపిడిఒ సుబ్బరాజు, కోఆప్షన్ మెంబర్ మాబుసాబు, ఈశప్పగౌడ, ఆర్ఐ రాజశేఖర్, హాల్వి బసవప్రభు, మాజీ ఎంపిటిసి బసయ్యస్వామి, మహంతేష్ స్వామి, మహేష్ గౌడ్, కుంబాలనూర్ సర్పంచి సుందరి, వైసిపి నాయకులు అనిల్ కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి అమ్రేష్

విద్య కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరు

- ఎఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి రంగన్న

ప్రజాశక్తి - మంత్రాలయం

విద్య కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరుసాగిద్దామని ఎఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి జి.రంగన్న కోరారు. మంగళవారం స్థానిక హెచ్ఆర్‌బి కల్యాణ మండపంలో ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జిల్లా అధ్యక్షులు సోమన్న అధ్యక్షతన నిర్వహించారు. వహించారు. ముఖ్య అతిథులుగా రంగన్న పాల్గొని పతాకావిష్కరణ చేశారు. రంగన్న, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబు మాట్లాడారు. దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యను పూర్తిగా కార్పొరేటీకరణ చేస్తోందని మండిపడ్డారు. పరిశ్రమలను బడాబాబులు అంబాని, అదానీలకు అప్పజెప్పే పద్ధతులను నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తోందని తెలిపారు. డిగ్రీ విద్యా విధానాన్ని పాత పద్ధతుల్లోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీరాములు, అనంతపురం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుళ్లాయి స్వామి, చిరంజీవి, నంద్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, ధనుంజయ, సత్యసాయి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, కర్నూలు జిల్లా ఆఫీస్ బేరర్లు విజయేంద్ర, షాబీర్ బాష, రంగస్వామి, శరత్, థామస్ అల్తాఫ్ పాల్గొన్నారు.

వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు

- ప్రజలకు మరింత చేరువలో వైద్యసేవలు

- వైసిపి మండల ఇన్‌ఛార్జీ మురళీమోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - కోసిగి రూరల్

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో వైద్య రంగంలో చాలా విప్లవాత్మక మార్పులు తీసుకు రావడంతో ప్రజలకు మరింతగా చేరువలో వైద్య సేవలు అందిస్తున్నట్లు వైసిపి మండల ఇన్‌ఛార్జీ మురళీమోహన్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండల వైద్యాధికారి డాక్టర్ మనోజ్ కుమార్ అధ్యక్షతన కోసిగి ప్రభుత్వాస్పత్రికి నూతనంగా మంజూరైన 108 అంబులెన్స్‌ను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా మురళీ మోహన్ రెడ్డి హాజరయి మాట్లాడారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలందరికీ వైద్యసేవలు, ఆస్పత్రికి తరలించే పాత అంబులెన్స్ స్థానంలో మెరుగైన వసతులతో నూతన 108 అంబులెన్స్‌ను తీసుకొచ్చినట్లు తెలిపారు. ఎల్లమ్మగుడి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి వాహనాన్ని ప్రారంభించారు. ఎంపిపి ఈరన్న, బెట్టనగౌడ, కాంట్రాక్ట్ నాగరాజు, నాడిగేని నాగరాజు, మాణిక్యరాజు, జగదీష్ స్వామి, ముకుంద కృష్ణమూర్తి, పందికోన మారెప్ప పాల్గొన్నారు.



నూతన అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న మురళీమోహన్ రెడ్డి

సమస్యల పరిష్కారానికే 'జగనన్న సురక్ష'

- మున్సిపల్ ఛైర్మన్ శాంత

ప్రజాశక్తి - ఆదోని

పెండింగ్‌లో ఉన్న సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి, ప్రజలకు రక్షగా రాష్ట్ర ప్రభుత్వం 'జగనన్న సురక్ష'ను తీసుకొచ్చిందని మున్సిపల్ ఛైర్మన్ శాంత తెలిపారు. మంగళవారం పట్టణంలోని అరుణ్ జ్యోతి నగర్ జిఆర్ గార్డెన్స్‌లో రెండో క్యాంప్ డే నిర్వహించారు. సంబంధిత వార్డు ప్రజలకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వాలంటీర్లు వారం పాటు ఇంటింటికీ తిరిగి సమస్యలను గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారన్నారు. ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కమిషనర్ రఘునాథ్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, మున్సిపల్ ఇంజినీర్, వైస్ ఛైర్మన్లు నరసింహులు, గౌస్ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని 4, 6వ వార్డులకు సంబంధించిన లబ్ధిదారుల సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి మాట్లాడారు. 'జగనన్న సురక్ష'కు అపూర్వ స్పందన లభిస్తోందని తెలిపారు. **హాలహర్వి** మండలం కామినహాల్ గ్రామం సచివాలయంలో ఎంపిడిఒ ఆంథోని అధ్యక్షతన 'జగనన్న సురక్ష' నిర్వహించారు. లబ్ధిదారులకు కుల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. తహశీల్దార్ మల్లికార్జున, డిటి జి.లక్ష్మి, పంచాయతీ సెక్రటరీ ఈరన్న, సొసైటీ ఛైర్మన్ సీనప్ప, సర్పంచి జనార్ధన్, మేదేహాల్ ప్రహ్లాద్ గౌడ్, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ రోషన్ వలీ, ఇంజినీరింగ్ అసిస్టెంట్ చంద్రబాబు, సర్వేయర్ సూరి, అగ్రికల్చర్ అసిస్టెంట్ సూరన్న, వాలంటీరు రెహమాన్, శ్రీధర్ పాల్గొన్నారు. **హోళగుంద** మండలంలోని ఎల్లార్తి గ్రామంలో సర్పంచి కురువ చాముండేశ్వరి ఆధ్వర్యంలో 'జగనన్న సురక్ష' నిర్వహించారు. తహశీల్దార్ హుస్సేన్ సాబ్, ఇఒఆర్‌డి చంద్ర మౌళీశ్వర గౌడ్, యువ నేత ఎస్‌కె.గిరి మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు తహశీల్దార్ హుస్సేన్ సాబ్ అడంగల్, క్యాస్ట్, ఫ్యామిలీ సర్టిఫికెట్ అందజేశారు. పంచాయతీ కార్యదర్శి మహ్మద్ షాపి, విఆర్‌ఒ ప్రహ్లాద పాల్గొన్నారు. **చిప్పగిరి** మండలంలోని బెల్డోనా గ్రామంలో సర్పంచి కరివేముల సావిత్రి, పంచాయతీ కార్యదర్శులు నరేంద్ర, రామాంజనేయులు ఆధ్వర్యంలో 'జగనన్న సురక్ష' నిర్వహించారు. ఎంపిడిఒ సివి.కొండయ్య, డిప్యూటీ తహశీల్దార్ గుండాల నాయక్ సమక్షంలో దరఖాస్తులను పరిశీలించారు. దరఖాస్తుదారులకు ఫ్యామిలీ, కుల, ఆదాయ, తదితర సర్టిఫకెట్లను లబ్ధిదారులకు అందజేశారు. విఆర్‌ఒ పెద్దన్న, సచివాలయ కన్వీనర్ అవ్వ గారి ఆంజనేయులు పాల్గొన్నారు.



ఆదోనిలో మాట్లాడుతున్న కమిషనర్ రఘునాథ్ రెడ్డి



ఎమ్మిగనూరులో ధ్రువపత్రాలు అందజేస్తున్న జగన్మోహన్ రెడ్డి



హాలహర్విలో



హోళగుందలో




అల్లూరి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఐటి సెక్రటరీ కోన శశిధర్, జిల్లా కలెక్టర్, ఎస్పి

రీ అడ్మిషన్ల గందరగోళం

- పది, ఇంటర్ ఫెయిల్ విద్యార్థులు మళ్లీ చదవాల్సిందే..
- జిల్లా విద్యాశాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు..

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నూతన విద్యావిధానమో లేక ప్రభుత్వ అనాలోచిత నిర్ణయమో కానీ ఇంటర్ సెకండ్ ఇయర్‌లో ఫెయిల్ అయిన విద్యార్థులు, అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల్లో కూడా ఫెయిల్ అయిన వారికి రీ అడ్మిషన్ ఇచ్చి రెగ్యులర్‌గా పరిగణించి విద్యా బోధన చేయాలని ప్రభుత్వం ఆయా జిల్లాల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఇది ఇంటర్మీడియట్‌కే కాదు పదో తరగతి ఫెయిల్ అయిన వారికీ కూడా మళ్లీ పదో తరగతిలోనే రీ అడ్మిషన్ ఇవ్వాలని పాఠశాలల విద్యాశాఖ అధికారులకు కూడా ఆదేశాలు అందాయి. ఈ విషయాలను సోమవారం ఉన్నత విద్యా మండలి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా అధికారులకు సమాచారం అందించారు. అయితే ఒక్కటి, రెండు సబ్జెక్టులు ఫెయిల్ అయిన విద్యార్థులు వచ్చే పరీక్షల్లో ఫెయిల్ అయిన సబ్జెక్టులు మాత్రమే రాయాలా లేక అన్ని రాయాలా అనేది స్పష్టత ఇవ్వలేదు. ఫెయిల్ అయిన విద్యార్థులు మళ్లీ ఎందుకు రీ అడ్మిషన్ తీసుకోవాలంటే రాష్ట్రంలో డ్రాప్ అవుట్స్ తగ్గించడం కోసం, బడి బయట ఎవరూ ఉండ కూడదనే లక్ష్యంతోనే ఈ పద్ధతికి ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారు. రీ అడ్మిషన్ పద్ధతి గందరగోళంగా ఉందనే అభిప్రాయం ఉపాధ్యాయ, అధ్యాపక వర్గాల్లో వెల్లడవుతోంది. రీ అడ్మిషన్ తీసుకోవడం ద్వారా విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న జగనన్న విద్యా కానుక, జగనన్న విద్యా కిట్లు వంటి పథకాలు వర్తిస్తాయని చెబుతున్నారు. ఇప్పటికే ఫెయిల్ అయిన విద్యార్థుల లిస్ట్ ప్రతి సచివాలయంలో ఉంది. సచివాలయం ద్వారా ఈ ప్రక్రియను చేపట్టనున్నట్లు సమాచారం. మరి ప్రయివేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల గురించి ఎలా..? వాళ్లు మళ్లీ రీ అడ్మిషన్ తీసుకోవాలంటే వేలకు, వేల రూపాయలు కట్టాల్సి ఉంటుంది. వారి పరిస్థితి ఏమిటన్నది స్పష్టత లేదు. ఈ విధానం వలన విద్యార్థులకు ఉపయోగం ఉందా అని విద్యాధికారులను అడిగితే డ్రాప్ అవుట్స్ తగ్గించాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొంటున్నారు. వంద శాతం విద్యాసంస్థల్లో ఎన్‌రోల్‌మెంట్ ఉండాలని ప్రభుత్వం చెపుతున్నా ఇది ఆచరణలో సాధ్యమేనా అనే ప్రశ్నలు విద్యాశాఖలో ఉత్పన్నం అవుతున్నాయి. ఈ ఏడాది మార్చిలో జరిగిన పరీక్షల్లో ఉమ్మడి కర్నూలు జిల్లాలో మొదటి సంవత్సరంలో 72 శాతం, ద్వితీయ సంవత్సరంలో 76 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఫెయిల్ అయిన 28, 24 శాతం విద్యార్థులను రీ అడ్మిషన్ చేయించుకోవడం కోసం ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, పాఠశాలల ఉపాధ్యాయులు కుస్తీ పడుతున్నారు. ఎన్‌రోల్‌మెంటును ఎలాగైన పెంచాలనే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు. ఇదిలా ఉండగా ఫెయిల్ అయిన వారికీ మళ్ళీ అడ్మిషన్ ఇవ్వడం ఏమిటని, జాతీయ విద్యావిధానంలో భాగమే ఫెయిల్ రీ అడ్మిషన్స్‌కు ప్రభుత్వం తెర లేపిందని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈసారి పది పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం బాగా పడిపోవడంతో ప్రయివేట్, కార్పొరేట్ కళాశాలల్లో అడ్మిషన్లు లేక వెలవెలబోతున్నాయని, వాటికి ఆదాయం చేకూర్చడం కోసమే రీ అడ్మిషన్‌కు ప్రభుత్వం తెర లేపిందని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి.

డ్రాపువుట్ నిరోధించేందుకే రీ అడ్మిషన్ పక్రియ



పిల్లలు బడి బయట ఉండకూడదనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. డ్రాపుట్స్ ఉండకూడదని, విద్యాసంస్థల్లో వంద శాతం విద్యార్థులు ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే ఫెయిల్ అయిన విద్యార్థులకు రీ అడ్మిషన్ ఇస్తుంది.

- డిఐఇఒ సునీత.

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

- నివాళ్లు అర్పించిన జెకెసి స్పెషల్ ఆఫీసర్ కోన శశిధర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఐటి సెక్రటరీ, జెకెసి స్పెషల్ ఆఫీసర్ కోన శశిధర్, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, జిల్లా ఎస్పి కె.రఘువీర్ రెడ్డి అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ అధికారులు, ఆర్‌డిఒలు, ఇతర జిల్లాధికారులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో : భారత స్వాతంత్రోద్యమంలో అల్లూరి సీతారామరాజు పోరాటం, సేవలు దేశానికి చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ కె రఘువీర్ రెడ్డి అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో అల్లూరి జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాలతో అంజలి ఘటించారు. జిల్లా ఎఎస్పీ అడ్మిన్ జి.వెంకట రాముడు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, డిఎస్‌పి రంగముని, ఆర్‌ఐ సుధాకర్, ఆర్‌ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల కెపిజి ఉన్నత పాఠశాలలో అల్లూరి చిత్రపటానికి ప్రైవేట్ పాఠ శాలల సంఘం నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమీర్ భాష ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు రఫీ, శాస్త్రి, రిజ్వానా, విజయలక్ష్మి, రేఖ, దేవి, పద్మ, సుభాని, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. **బనగానపల్లె రూరల్ :** పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గిరిజన సమాఖ్య అధ్యక్షుడు కాలింగిరి రాముడు, కిషోర్, మునావర్ నాయక్, హోటల్ రాముడు, బాబు పాల్గొన్నారు. **నంద్యాల :** సిపిఐ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, ఎపి గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మోటా రాముడు, వ్యకాసం జిల్లా అధ్యక్షుడు సుబ్బరాయుడు , ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర శాఖ అధ్యాపకులు బడే సాహెబ్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలను నిర్వహించారు. తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ టి సూర్యనారాయణరెడ్డి మాట్లాడారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలో బిజెపి నాయకులు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నియోజకవర్గ ఇన్చార్జి ముత్తుకూరు శ్రీనివాసులు, మండల అధ్యక్షులు శరత్

సున్నిపెంటలో గంజాయి పట్టివేత

- 2 కేజీల 900 గ్రాములు స్వాధీనం - నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు


వివరాలు వెల్లడిస్తున్న సిఐ దివాకర్ రెడ్డి

శ్రీశైల మండలం సున్నిపెంటలోని లంబాడీ కాలనీలో స్థానిక పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసులు మంగళవారం దాడి చేసి గంజాయిని పట్టుకున్నారు. లంబాడీ కాలనీలో పలు గృహాలలో సోదాలు చేయగా 2 కేజీల 900 గ్రాముల గంజాయి దొరికిందని సిఐ దివాకర్ రెడ్డి, ఎస్ఐ గంగయ్య యాదవ్ తెలిపారు. నిందితులను అరెస్టు చేశామన్నారు. కొర్ర దసలీబాయి ఇంటిలో 1 కేజీ 200 గ్రాములు దొరికిందన్నారు. పఠాన్ అబ్దుల్ షుకూర్, లంబాడి కాలనీకి చెందిన కేతావత్ హారతి భాయి, నాగమణి బాయి దగ్గర గంజాయిని కొని చిన్న చిన్న పొట్లలుగా కట్టి అమ్ముతుంటారని సమాచారం మేరకు దాడి చేశామన్నారు. హారతి బాయి దగ్గర 1 కేజీ 100 గ్రాములు, నాగమణి బాయి దగ్గర 600 గ్రాములు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామన్నారు. వీరిని కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు.

అమ్మఒడి డబ్బుల కోసం దంపతుల గొడవ

- పెనుగులాటలో భర్త కింద పడి మృతి

ప్రజాశక్తి -గడివేముల

మండలంలోని కొర్రపోలూరు గ్రామంలో అమ్మ ఒడి డబ్బుల కోసం దంపతులు గొడవ పడిన ఘటనలో భర్త కింద పడి మృతి చెందిన ఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు.. కొర్రపోలూరు గ్రామానికి చెందిన చాకలి లోకేశ్వరుడు (36), సుబ్బ లక్షమ్మ దంపతులు నివసిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. మద్యానికి బానిసైన లోకేశ్వరుడు (36) భార్యతో అమ్మఒడి డబ్బులు ఇవ్వాలని గొడవపడ్డాడు. ఈ గొడవలో భర్తను భార్య నెట్టడంతో భర్త వెళ్లికల పడడంతో తలకు బండరాయి తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పాణ్యం సిఐ వెంకటేశ్వర రావు, గడివేముల ఎస్ఐ వెంకట సుబ్బయ్య సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి వెంకటరాముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.


లోకేశ్వరుడు (ఫైల్)

మెరుగైన సర్వీసులు అందించండి

- 'జగనన్నకు చెబుదాం' ఫిర్యాదులను సంతృప్తి స్థాయిలో పరిష్కరించాలి
- జెకెసి స్పెషల్ ఆఫీసర్ కోన శశిధర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జగనన్న చెబుదాం కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని, సచివాలయ, మండల స్థాయి సిబ్బంది పనితీరు మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన రీతిలో సర్వీసులు అందించాలని ఐటి సెక్రటరీ, జెకెసి స్పెషల్ ఆఫీసర్ కోన శశిధర్ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్షా కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, జిల్లా ఎస్పి కె.రఘువీర్ రెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కోన శశిధర్ మాట్లాడుతూ 1902కి వచ్చే ఫిర్యాదుల విషయంలో ప్రభుత్వం అత్యంత శ్రద్ధ చూపిస్తోందన్నారు. మండలంలోని ఏఏ గ్రామాల నుండి ఏఏ అంశాలపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయో అన్వేషించుకుని ప్రతి అర్జీకి ప్రాధాన్యత ఇచ్చి క్లోజ్‌గా మానిటరింగ్ చేస్తూ పరిష్కరించాలన్నారు. సాధ్యం కాని సమస్యలకు సరైన రీతిలో ఎండార్స్మెంట్ ఇచ్చి వాస్తవ విషయాలను అర్జీదారులకు వివరించి సంతృప్తి పరచాలన్నారు. భూ సమస్యలు, తాగునీటి సరఫరా, పంచాయతీరాజ్ తదితర శాఖలకు సంబంధించి పరిష్కరించిన వాటిలో అసంతృప్తి ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తోందని, ఇందుకు కారణాలను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకొని తగు సూచనలు జారీ చేశారు. వితిన్ ఎస్‌ఎల్‌ఏలో క్లోజ్ చేయడం వల్ల అసంతృప్తి శాతం పెరిగిందని స్పెషల్ ఆఫీసర్‌కు నివేదించారు. ప్రతి సమస్యకు శాశ్వత, తాత్కాలిక పరిష్కారాలు ఉంటాయని, శాశ్వత పరిష్కారాలు ఆలస్యమయ్యే తరుణంలో తాత్కాలిక పరిష్కారం చూపి సంతృప్తి స్థాయి పెంచాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ఆడిట్ టీమ్ గుండెకాయ లాంటిదని, ఆడిట్ బృందాలు చురుకుగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒను ఆదేశించారు. ఆత్మకూరు, బండి ఆత్మకూరు, నందికొట్కూర్ మండలాల్లో అసంతృప్తి శాతం అధికంగా ఉందని నెల వ్యవధిలో మెరుగు పరచాలని ఆర్డీవోను ఆదేశించారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రెవెన్యూ, వెల్ఫేర్ అధికారులు సమన్వయంతో విజయవంతంగా క్యాంపులు నిర్వహించి ప్రజలకు మెరుగైన సర్వీసులు అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 9 నుంచి ఈ నెల 3వ తేదీ వరకు జగనన్నకు చెబుదాం 3,781 ఫిర్యాదులు వచ్చాయని, 58 శాతం పరిష్కరించామని, 42 శాతం వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. సంబంధిత సమాచారాన్ని శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ సుబ్బారెడ్డి, డిఆర్‌డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీవోలు శ్రీనివాసులు, దాసు, వెంకటరెడ్డిలు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జెకెసి స్పెషల్ ఆఫీసర్ కోన శశిధర్

ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వీడాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - నంద్యాల

ప్రజా సమస్యలపై మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వీడాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి ఎస్.శివ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో వారు పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో పలుచోట్ల పైపులైన్ సమస్య ఉందని చెప్పి పగలగొట్టిన రోడ్లకు అనంతరం మరమ్మతులు చేయకుండా వదిలివేశారని అన్నారు. ప్రధానంగా టెక్కే, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్, సుబ్రహ్మణ్యం కాంప్లెక్స్ ఎదుట, భగత్ సింగ్ గ్రంథాలయం దగ్గర రెండు నెలలు క్రితం పగలగొట్టిన రోడ్లపై మన్ను కప్పి వదిలివేశారన్నారు. ప్రస్తుతం వర్షాలు పడడం వలన మన్నుతో కప్పిన రోడ్డుపై బురదగా ఏర్పడడం, గుంతలో నీళ్ళు నిలుస్తున్నాయని తెలిపారు. పగలగొట్టిన రోడ్లపై సిమెంట్ రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సంజయ్, సాయి, విజయ్, రమణ, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వాన్ని సాగనంపండి : గౌరు చరిత

ప్రజాశక్తి - పాణ్యం: రాబోయే ఎన్నికల్లో వైసిపి జగన్ ప్రభుత్వాన్ని సాగనంపాలని టిడిపి పాణ్యం నియోజకవర్గ ఇంచార్జి గౌరు చరిత అన్నారు. మంగళవారం భవిష్యత్తుకు భరోసా కార్యక్రమంలో మండలంలోని గోరుకల్లు, యస్.కొట్టాల గ్రామాల్లో ఆమె పర్యటించారు. ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలు మాటున ప్రజల నడ్డి విడిచే పన్నులు వసూలు చేస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. మండల నాయకులు రమణ మూర్తి, లాయర్ బాబు, రంగ రమేష్, ఇప్ప సుధాకర్, రవి కుమార్, వెంకటేశ్వర్లు, సురేష్ పాల్గొన్నారు.

వైసిపిలోకి చేరిక

ప్రజాశక్తి - నంద్యాల రూరల్ : నంద్యాల మండలం బిల్లలాపురం గ్రామానికి చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి సమక్షంలో మంగళవారం వైసిపిలో చేరారు. పార్టీలో చేరిన వేముల కుటుంబానికి చెందిన రాముడు, కిట్టయ్య, వేముల స్వామి, తిరుపతి, ఇంద్ర, రామకష్ణ, రమణ, హరి, శ్రీనివాసులు, రామచంద్రుడుతో పాటు మరికొందరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు కల్పిస్తామని, గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ సిద్ధం శివరాం, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

దోమల నివారణతోనే డెంగ్యూ దూరం

ప్రజాశక్తి - రుద్రవరం : దోమలను నివారించడం ద్వారా డెంగ్యూను నివారించవచ్చని రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆశా డే కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ నివారణ మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సిబ్బంది సచివాలయ ఏఎన్ఎం, అంగనవాడీ, ఆశా కార్యకర్తలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ

ప్రజాశక్తి - మహానంది: మండలం గాజులపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను కంటి వైద్య అధికారి జి.క్రిష్ణ మోహన్ రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో పాఠశాలలో దృష్టి లోపం గల 24 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు సరఫరా చేశారు. అనంతరం ఆరోగ్య విస్తరణ అధికారి హుసేన్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రవణమ్మ, ఏఎన్ఎం దుర్గాదేవి, రమేష్, ఆస్మిత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులు వ్యవసాయాన్ని మరవద్దు

ప్రజాశక్తి, ఆళ్లగడ్డ : ప్రతి రైతు వ్యవసాయాన్ని చేయడం మరవవద్దని, ప్రతి సంవత్సరం పంటలను సాగు చేయాలని సామాజికవేత్త మర్రిపల్లె అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం ఆయన ఆటో ప్రచారం ద్వారా మాట్లాడారు. ప్రస్తుతం కాయగూరల ధరలు ఆకాశాన్నంటడానికి కారణం వాటిని సాగు చేయకపోవడమే అన్నారు. పంట తక్కువై ధరలు ఆకాశాన్నంటాయని తెలిపారు. ప్రతి రైతు వరి, జొన్నతోపాటు కూరగాయలు సాగు చేసి ప్రజలకు ఆర్థిక భారం లేకుండా చేయాలని కోరారు.

భారీ బందోబస్తు మధ్య ప్రజాభిప్రాయ సేకరణ

- అల్ట్రాటెక్‌కు అనుమతులు ఇవ్వండి : ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్
- నిబంధనలు పాటించని పరిశ్రమకు అనుమతి ఇవ్వొద్దు : మాజీ ఎమ్మెల్యే




మాట్లాడుతున్న డిఆర్ఒ పుల్లయ్య

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్ల మండలం గోరుమానుపల్లె గ్రామంలో అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతులపై మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ భారీ పోలీస్ బందోబస్తు మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఆర్ఓ పుల్లయ్య హాజరయ్యారు. ప్రజాభిప్రాయ సేకరణ అధికారి ఈఈ మునిప్రసాద్ అధ్యక్షతన సేకరణ నిర్వహించారు. అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ విస్తీర్ణంలో భాగంగా సున్నపురాయి ఉత్పత్తి సమర్థత 0.30 మిలియన్ల టన్నులు, టిపిఏ నుండి 4.00 మొత్తం తవ్వకం 4.31 మిలియన్ టన్నులు సున్నపురాయి ఎమ్మెల్ 395.15 హెక్టార్లలో ఏర్పాటు చేయడం కోసం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ ప్రజా అభిప్రాయ సేకరణ గురించి మాట్లాడాల్సిందిగా గ్రామస్తులను, ప్రజాప్రతినిధులను కోరారు. ఈ సందర్భంగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ పరిశ్రమ కోసం భూములు కోల్పోయిన వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, సిఎస్ఆర్ నిధులను గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేయాలన్నారు. పెట్టికోట వద్ద సిమెంట్ పరిశ్రమ రాబోతుందని, అందులోనన్న ఉద్యోగ అవకాశాలు ప్రతి ఒక్కరికీ కల్పించాలన్నారు. తక్కువ రేట్‌కి భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించేందుకు పరిశ్రమ వారు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ వారికి పర్యావరణ అనుమతులను ప్రభుత్వం మంజూరు చేయాలన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమలో భూమిని కోల్పోయిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమ వారు కృషి చేయాలన్నారు. బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ నిబంధనలు పాటించని అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమకు అనుమతులు ఇవ్వొద్దని అధికారులకు సూచించారు. అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదన్నారు. పరిశ్రమ వారు చెప్పిన ఏ పనులు సక్రమంగా చేయకపోవడం వల్ల పర్యావరణ అనుమతులను తాము వ్యతిరేకిస్తున్నామని సమావేశం నుంచి వెళ్లిపోయారు. అనంతరం గోరుమానుపల్లె సర్పంచి రామాంజనేయులు, బిసి జగన్, చాకలి హరికష్ణ, టిడిపి మండల అధ్యక్షుడు ఎం రామేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ పులి ప్రకాష్ రెడ్డి తదితరులు మాట్లాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆళ్లగడ్డ డిఎస్పి వెంకట్రామయ్యతో పాటు ముగ్గురు డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐల ఆధ్వర్యంలో 250 మంది పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అంకిరెడ్డి పల్లె కెపి రామ్మోహన్ రెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు అంబటి గురువిరెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, తుమ్మలపెంట మల్లేశ్వర్ రెడ్డి, పెట్టికోట ఉషన్ రెడ్డి, లాయర్ మహేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఉదయ్ భాస్కర్ రెడ్డి, తహశీల్దార్ ధోని ఆల్‌ఫ్రెడ్, అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బిసి


విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

వివేకానందుని కాంస్య విగ్రహం ఆవిష్కరణ

ప్రజాశక్తి - నంద్యాల : స్థానిక వివేకానంద సెంటర్ (కల్పనా సెంటర్)కూడలిలో వివేకానందుని కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ సి.ఇషాక్ భాషా, మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా హాజరై విగ్రహావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరగటానికి కారకులైన విగ్రహ దాత డాక్టర్. జి.రామకృష్ణారెడ్డికి గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, పుర ప్రముఖులు దాతృత్వాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా విగ్రహ దాతను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్మన్‌లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గణేష్ మహోత్సవ కేంద్ర సమితి అధ్యక్షులు గంగిశెట్టి విజయ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి నాగ శ్రీధర్, పాంషావళి, వార్డు కౌన్సిలర్ మాజీద్, ప్రముఖ న్యాయవాది వెమర్ల రామచంద్ర రావు, డాక్టర్ జి.రామకృష్ణారెడ్డి, డాక్టర్. గెలివి సహదేవుడు, డాక్టర్. ఇంటి ఆదినారాయణ, రిటైర్డ్ జడ్జి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వెండి కిరీటం బహూకరణ

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవస్థానానికి అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన శ్రీ విష్ణు సిల్క్ హౌస్ ప్రొప్రైటర్ చింత రామకృష్ణ, అతని భార్య లక్ష్మిలు చౌడేశ్వరి దేవి అమ్మవారికి 415 గ్రాముల వెండి కిరీటం బహూకరించారు. కిరీటాన్ని ఆలయ ఇఒ రామానుజన్, మాజీ చైర్మన్ పిఆర్ వెంకటేశ్వర రెడ్డిలకు అందజేశారు.

'జగనన్న సురక్ష'ను సద్వినియోగం చేసుకోండి

- జెకెసి స్పెషల్ ఆఫీసర్ కోన శశిధర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ముఖ్యమంత్రి మంచి ఉద్దేశంతో ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష క్యాంపులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఐటి సెక్రటరీ, జగనన్నకు చెబుదాం స్పెషల్ ఆఫీసర్ కోన శశిధర్ పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల మండలం కానాల గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చక్కగా అమలు పరుస్తున్నారన్నారు. జగనన్నకు చెబుదాం 1902 కాల్ సెంటర్‌కు వచ్చే ఫిర్యాదులపై ప్రజల సంతృప్తి స్థాయి గతంలో కంటే పెరిగిందన్నారు. అవసరమైన ధృవీకరణ పత్రాల సేకరణ జిల్లాలో 98 శాతం పూర్తయిందన్నారు. సర్టిఫికెట్లను జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం గోస్పాడు మండలం నెహ్రూనగర్ గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ కేంద్రాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. రైతుల కోసం ఏర్పాటు చేసిన కియోస్కో యంత్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి, ఆర్డీవో శ్రీనివాసులు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **మహానంది :** మండలంలోని తమ్మడపల్లె గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పాల్గొని మాట్లాడారు. తహశ్శీల్దార్ జనార్దన్ శెట్టి, ఎంపీడీవో శివ నాగ జ్యోతి, వైసీపీ మండల కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి, జడ్పిటిసి కెవిఆర్ మహేశ్వర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **బనగానపల్లె :** మండలంలోని మీరాపురం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. లబ్ధిదారులకు **(మిగతా 6లో...)**


ధ్రువపత్రాలను పంపిణీ చేస్తున్న స్పెషల్ ఆఫీసర్ కోన శశిధర్, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే



సాయిబాబా కమిటీ సభ్యులకు విరాళం చెక్కును అందిస్తున్న మాండ్రా శివానందరెడ్డి

ఆలయానికి మాండ్ర విరాళం

ప్రజాశక్తి-డోన్

పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న సాయిబాబా గుడికి 5 లక్షల రూపాయల విరాళాన్ని నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్రా శివానందరెడ్డి అందించినట్లు సాయిబాబా కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం హైదరాబాదులోని తన స్వగృహంలో మాండ్రా శివానందరెడ్డి డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో విరాళంను సాయిబాబా కమిటీ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో సాయిబాబా కమిటీ సభ్యులు చాటకొండ శ్రీనివాసులు, మలిచెట్ల మురళీకృష్ణగౌడ్,ఆలా మల్లిఖార్జునరెడ్డి,కందుకూరి పార్థసారథి పాల్గొన్నారు.



కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో

అస్వస్థతతో ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి - మిడుతూరు

అస్వస్థతతో ఉపాధి కూలీ మృతి చెందిన ఘటన మండలంలోని తలముడిపి గ్రామంలో చోటు చేసుకుంది. మంగళవారం నాడు ఉదయం తెలుగు మధు శేఖర్ (32) ఉపాధి హామీ పనికి వెళ్లి సొమ్మసిల్లి పడిపోయాడు. తోటి ఉపాధి కూలీలు మిడ్తూరు మండంలోని సిహెచ్‌సికి తీసుకొని వెళ్ళేలోపే చనిపోయిన్నట్లు డాక్టర్లు వెల్లడించారు. విషయం తెలియగానే ఎంపిపి, ఎంపిడిఒ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్న మల్లారెడ్డి, హాస్పిటల్‌కు వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వ నుండి వచ్చే ఆర్థిక సహాయాన్ని వారికి అందజేస్తామని అన్నారు.

ఆశావర్కర్స్ నూతన కమిటీ ఎంపిక

ప్రజాశక్తి - గడివేముల

గడివేముల ఆశ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ మంగళవారం ఎంపికయ్యింది. గడివేముల పిహెచ్సిలో సిఐటియు ఆధ్వర్యంలో ఆశాబి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి నాగమణి, పిహెచ్సి లీడర్ కృష్ణవేణి మాట్లాడారు. కృష్ణవేణి పిహెచ్సి కార్యదర్శిగా విజయ కుమారి, అధ్యక్షులుగా వెంకటలక్ష్మి, సహాయ కార్యదర్శిగా మణి, ఉపాధ్యక్షులుగా సుధారాణిలను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం పోలవరం గిరిజనులకు సంఘీభావ నిధి పిహెచ్‌సి కమిటీ ఆధ్వర్యంలో వసూల్లు చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నమ్మ, మేరీ, శ్యామల, మహేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



నూతన కమిటికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఆశాలు

10 నుండి అంగన్వాడీల వంటావార్పు

- జయప్రదం చేయండి
- అంగన్వాడీ జిల్లా అధ్యక్షులు జి.షేబా రాణి

ప్రజాశక్తి - బేతంచెర్ల

అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 10, 11 తేదీల్లో నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగుతున్న 36 గంటల వంటావార్పు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి శేబారాణి మండలం నాయకులు ఎన్ కె నాగలక్ష్మి అంగన్వాడీలను కోరారు. మండల పరిధిలోని సిమెంట్ నగర్ గ్రామంలో మంగళవారం నాడు అంగన్వాడి మండల కార్యదర్శి ఎన్ కె నాగలక్ష్మి ఆధ్వర్యంలో గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకి, గర్భిణులకు, బాలింతలకు ప్రభుత్వం అందించే మంచి పౌష్టికరమైన ఆహారం వండి వడ్డిస్తూ సేవలు చేస్తున్న అంగన్వాడీలకు 2017 నుండి పెండింగ్లో ఉన్న టిఏ, డిఏలను చెల్లించక పోవడం దారుణం అన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఎన్నికలకు ముందు అంగన్వాడీలకు జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీలు ఇచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయిన ఉలుకు పలుకు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు అంజలి, రోజా, మహాలక్ష్మి, చంద్రావతి, రేణుక, సలోమి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రికలను ఆవిష్కరిస్తు దృశ్యం

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

ప్రజాశక్తి - చాగలమర్రి

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. చాగలమర్రి పట్టణంలోని 3వ సచివాలయం పరధిలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాని ని వైసీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి బాబులాల్,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,ఎంపిపి వీరభద్రుడు, కార్యకర్తలు, అభిమానులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సోహెల్, వైస్ ఎంపిపి రఫి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, వైసీపీ నాయకులు గేట్లమాబు,ఎంపిటీసిలు ఫయాజ్,లక్ష్మిరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు జిగ్గి గారి ఇబ్రహీం,బ్రాందీన్,నారా ఓబులేసు, ఇబ్రహీం,షబ్బీర్,ఖాదర్‌బాష బ్రాందీన్ సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, ఖదీర్,జల్సా గౌస్, అబ్దుల్లా,మాబుసున్న,బబ్లూ,ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి, తహసీల్దారు సుభద్రమ్మ,ఎంపీడీవో మహబూబ్ దౌలా,డిటి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే

నిబంధలను పాటించని విద్యా సంస్థలను సీజ్ చేయాలి

ప్రజాశక్తి-డోన్

పట్టణంలోని శ్రీరామ్ నగర్ ఉన్న శ్రీ సుధా స్కూల్‌ని సీజ్ చేయాలని పిడిఎస్‌యు డివిజన్ కార్యదర్శి కె పవన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ శ్రీ సుధా విద్యా సంస్థలు ఇష్టా రాజ్యంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ ఫీజులు వసూలు చేస్తున్నారని విచారణ చేసి శ్రీ సుధా విద్యా సంస్థల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ నాయకులు సోము మహి దాదు పాల్గొన్నారు. **గడివేముల :** మండల కేంద్రంలోని సెయింట్ ఫౌల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రభుత్వ నియమ,నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా ఫీజలను వసూలు చేస్తున్న సెయింట్ ఫౌల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ-ఐసా ఆధ్వర్యంలో స్కూల్ ముందు ధర్నా నిర్వహించారు. ఐసా జిల్లా కార్యదర్శి యస్.నాగార్జున, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డక్కా కుమార్ మాట్లాడుతూ సెయింట్ ఫౌల్ పాఠశాలలో నిర్ణయించిన ధరలకంటే ఎక్కువ అమ్ముతున్నారని, ప్రైవేట్ మెటీరియల్స్‌ని ప్రవేట్ నోట్ బుక్స్ పాఠశాల ఆవరణంలో ఎక్కువ మొత్తంలో ఉంచుకొని అమ్మడం జరుగుతోందన్నారు. విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకో వాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు తల్లిదండ్రులు తో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రమేష్,రాజు,అభి ఐసా నాయకులు దావీదు, సంతోష్, సూర్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ, ఐసా నాయకులు

ఆటోను ఢీ కొన్న ఆయిల్ ట్యాంకర్

- తండ్రీకొడుకు మృతి - ముగ్గురి పరిస్థితి విషమం - మరి కొందరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - ఆత్మకూర్

మండల పరిధిలోని అమలాపురం గ్రామ సమీపంలో మంగళవారం నాడు జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులు మృతి చెందగా.. మరికొందరి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల మేరకు.. బైర్లూటి నుండి ఆత్మకూరు వైపు వెళ్తున్న ప్రయాణీకులతో ఆటోను అమలాపురం గ్రామ సమీపంలో కర్నూల్ నుండి విజయవాడ వైపు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్ ఢీకొంది. ఈ ఘటనలో కర్నూలుకు చెందిన మేదరి నాగన్న అక్కడికక్కడే మృతి చెందగా, ఆరు మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన మేదరి నాగన్న తండ్రి మేదరి వీరయ్య కర్నూలు ప్రభుత్వ వైద్యశాల చికిత్సలో పొందుతూ మతి చెందాడు. కర్నూల్‌కు చెందిన వీరయ్య అతని కొడుకు నాగన్న నల్లమల్ల అడవిలోని వెదురు వేలాలకు సంబంధించిన విషయాలను తెలుసుకునేందుకు బైర్లూటికి వచ్చి, తిరిగి కర్నూలుకు వెళ్లేందుకు ఆటోలో వస్తుండగా ప్రమాదం చోటు చేసుకున్నది. సంఘటన స్థలాన్ని ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాస్ రావు, సిఐ సుబ్రహ్మణ్యం, ఎస్సై కృష్ణమూర్తి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నారు. ఆత్మకూరు మండలం ఎస్ఎన్ తాండ చెందిన మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ముగ్గురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.



సంఘటన స్థలంలో క్షతగాత్రులు



ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలను కల్పించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ లక్షల రూపాయల ప్రజాధనంతో హాస్పిటల్ నిర్మాణం చేసినప్పటికీ మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ 7 లక్షల ఎక్రే మిషన్ ఏర్పాటు చేసినప్పటికీ అందులో ఫిలిం లేకపోవడంతో రోగులు ప్రైవేట్ ల్యాబ్ ఆశ్రయించాల్సి వస్తుందని అన్నారు. అదేవిధంగా ఏడుగురు డాక్టర్లు ఉండాల్సినటువంటి హాస్పిటల్‌లో ప్రస్తుతం ముగ్గురు డాక్టర్లు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. అత్యవసర విభాగంలో కనీసం 60 పడకలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా గర్భిణులకు పరీక్షలు నిర్వహించేందుకు గైనకాలజిస్ట్ లేకపోవ డంతో ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. జిల్లా వైద్యాధికారి వెంటనే డాక్టర్స్ ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఓబులేసు, రమణయ్య, నాగన్న, రామిరెడ్డి, ఉపేంద్ర నాయుడు, సీతారాం శ్రీనివాసులు,మద్దమ్మ లక్ష్మమ్మ పాల్గొన్నారు.



విరాళాలు సేకరిస్తున్న సిఐటియు నాయకులు

పోలవరం నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి : సిఐటియు

ప్రజాశక్తి-డోన్

పోలవరం నిర్వాసితులకు పునరావాసం, పరిహారం వెంటనే చెల్లించా లని సిఐటియు మండల అధ్యక్షులు పి.రామాంజనేయులు, పట్టణ కార్యదర్శి శివరాం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న పోలవరం నిర్వాసితుల పోరు కేక మహా పాదయాత్రకు సంఘీభావం ప్రకటిస్తూ మంగళవారం డోన్ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల నుండి విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడిచినా ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలు ఖాళీ చేయించే నాటికి 18 సంవత్సరాలు పూర్తి అయిన యువతీ యువకులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల ఉపాధ్యక్షులు నాగన్న, పుల్లయ్య,అల్లిపీర, సుధాకర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మద్దయ్య, మహేష్ రాంబాబు,లారీ డ్రైవర్లు,ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

డాక్టర్ బ్రహ్మారెడ్డి ప్రజా వైద్యశాల సీజ్

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండల కేంద్రంలోని శేషారెడ్డి నగర్‌లోని డాక్టర్ బ్రహ్మానందరెడ్డి ప్రజా వైద్యశాలను కలెక్టర్ ఆదేశాలతో జిల్లా ఇమ్యూనికేషన్ అధికారి డాక్టర్ మల్లికార్జున రెడ్డి, లాస్ట్ మీడియా అధికారి రవీంద్ర నాయక్‌ల, ఆర్ఐ శ్రీదేవి మంగళవారం నాడు సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ప్రజలు అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి కలెక్టర్ ఆదేశాలతో ఆసుపత్రిని సీజ్ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో గోవిందప్ప, బేతంచెర్ల పోలీసు వారు తదితరులు పాల్గొన్నారు.

డోన్‌లో జెండా ఎగరేస్తాం : టిడిపి

ప్రజాశక్తి-ప్యాపిలి

డోన్ నియోజకవర్గంలో 2024 ఎన్నికలలో టీడీపీ జండా ఎగరేస్తామని టీడీపీ సీనియర్ నాయకులు పెద్దనాగిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 8వ వార్డ్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రామ సుబ్బయ్య,రాంమోహన్ యాదవ్, చిన్న సుంకయ్య,చల్లా వీర,మల్లి కార్జున,అను దీప్, సురేష్ పాల్గొన్నారు.

అంకాలమ్మకు వెండి కిరీటం బహూకరణ

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణంలోని పాతపేటలో ఉన్న అంకాలమ్మకి కేజీ వెండి కిరీటాన్ని డోన్ పట్టణానికి చెందిన పురుషోత్తం, హర్షిత కుటుంబ సభ్యుల తో కలిసి మంగళవారం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ హరీష్,పావని ఆదిత్య,రేణుకాదేవి సాయిఅనిరుద్, వల్లభ,సాయి పద్మ, వెంకటలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులను ఆదరించాలి

ప్రజాశక్తి-డోన్

వృద్ధాశ్రమంలో ఉండే వృద్ధులను ఆదరించాలని హోసన్నా వృద్ధాశ్రమం నిర్వాహకులు జాన. ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ డోన్ పట్టణంలోని వైఎస్ నగర్‌లో ఉన్న హోసన్నా వృద్ధాశ్రమానికి డోన్ రైల్వే స్టేషన్లో ఆర్‌పిఎఫ్‌లో పోలీస్ ఉద్యోగం చేస్తున్న మౌనిక పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమానికి సరుకులు అందించి చికెన్ బిర్యాని ఏర్పాటు చేసిందన్నారు. రైల్వే ఉద్యోగం చేస్తూన్న మౌనిక పుట్టినరోజు వేడుకలను వృద్ధాశ్రమంలో చేసుకోవడం సంతోషకరం అని, మౌనికకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్‌డిటి సహాయంతో గిరిజనులకు ఇళ్లు

- వేంపెంట చెంచుగుడెంను ఐటిడిఏ పిఒ పరిశీలన

ప్రజాశక్తి - పాములపాడు

గత నెలలో 23, 25 తేదీల్లో వీరన్న, నాగమణి మరణించిన నేపథ్యంలో ఐటిడిఏ పిఒ రవీంద్రారెడ్డి ప్రత్యేక అధికారి కేజీ నాయక్ ఆర్‌డిటి రీజినల్ డైరెక్టర్ పుష్పలత ఏపీవో నాగార్జున సందర్శించి మరణించిన వారి కుటుంబాలకు రూ.5000 చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గిరిజనులు ఉండేందుకు ఇల్లు లేదని జీవించేందుకు ఉపాధి లేదని పనులు లేవని సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఆర్‌డిటి వారి సహకారంతో పక్కా గృహాలు నిర్మిస్తామని ప్రస్తుతం ఉపాధి పనులు ప్రతిరోజు కల్పిస్తామని తెలిపారు. బోరు మరమ్మతులు చేయించి నీటి సౌకర్యాన్ని కల్పిస్తామని 15 రోజులకు ఒకసారి మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని గతంలో ఇచ్చిన పొలాన్ని మళ్లీ సర్వే చేయించి భూమిని ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారిని నాగలక్ష్మి దేవి, హెల్త్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి తిప్పన్న, వీఆర్వో నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.



గిరిజనులతో మాట్లాడుతున్న పిఒ

మట్టి అక్రమార్కులపై చర్యలు తీసుకోండి

- మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల మండల పరిధిలోని నాగమ్మ చెరువులో అక్రమంగా మట్టి తరలిస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్‌ను కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్‌ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎంతో మంది రైతులకు ఉపయోగంగా వున్న చెరువును వైసీపీకి చెందిన కొందరు మట్టి తవ్వి విక్రయిస్తూ వున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే కానాల పాఠశాల ఆవరణలో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వేరే చోటికి తరలించాలని భూమా కలెక్టరును కోరారు. మండలంలోని బిళ్ళల్లపురం గ్రామంలో శిథిలా వస్థలో వున్న విద్యుత్తు స్తంభాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు భూమా తెలిపారు.



కలెక్టర్‌ను కలిసి వస్తున్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మం, తదితరులు

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

(5వ పేజీ తరువాయి...) పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** స్థానిక డాక్టర్ ఏ.ధనుంజయ మీటింగ్ హాల్‌లో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలు వేసి నివాళులర్పించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణ నాయకులు ఎన్. స్వాములు, నాయకులు డి రామ్ నాయక్, మోహన్, విజయ్, మాల మహానాడు నాయకులు ఎలిషా, రమేష్, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు నాగేశ్వరావు, బొల్లు ప్రసాద్, అశోక్, స్వాములు, రవితదితరులు పాల్గొన్నారు. **శ్రీశైలం ప్రాజెక్టు :** సున్నిపెంట ఐటీడీఏ పరిధిలోని ప్రభుత్వ గిరిజన పాఠశాల ఆవరణలో ప్రిన్సిపల్ పి.రెడ్డప్ప అధ్యక్షతన అల్లూరి సీతారామరాజు జయంతి నిర్వహించారు. కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై.ఆశీర్వాదం సీతారామరాజు, తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డు కొమరయ్య చిత్ర పటాలకు నివాళులర్పించారు. **చాగలమర్రి :** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి హెచ్ఎం కృష్ణ శాస్త్రి ఆధ్వర్యంలో అల్లూరి జయంతి నిర్వహించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే టిడిపి కార్యాలయంలో నంద్యాల పార్లమెంట్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు ఆధ్వర్యంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. టిఎన్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహుడు, బీసీ సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. **డోన్ :** డోన్ పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అల్లూరి సీతారామరాజు జయంతి, స్వామి వివేకానంద వర్ధంతి వేడుకలను నిర్వహించారు. హెచ్ఎం పద్మావతమ్మ, సీనియర్ ఉపాధ్యాయులు ఎం.వెంకట సుబ్బారెడ్డి, లక్ష్మయ్యలు మాట్లాడారు. సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, రవిశేఖర్, వెంకటలక్ష్మీ, రాధ, శ్రీనివాసులు, అల్లిపీరా, రఘునాథ్ పాల్గొన్నారు.



దోమల నివారణకు జాగ్రత్తలు పాటించండి

ప్రజాశక్తి - బేతంచెర్ల

నివాస ప్రాంతాలలో మురుగునీరు నిలువ ఉండకుండా, దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ ప్రియాంక రెడ్డి, డాక్టర్ శాంతి, డాక్టర్ భార్గవిలు అన్నారు. డెంగ్యూ నివారణ మహోత్సవం సందర్భంగా మంగళవారం నాడు బేతంచెర్ల పట్టణం, ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో గల సిహెచ్సి, పిహెచ్సి, ఆరోగ్య ఉప కేంద్రాలలో విధులు నిర్వ హిస్తున్న పీహెచ్ఎన్ స్వర్ణ మంజరి, సూపర్వైజర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో దోమలు పుట్టరాదు- దోమలు కుట్టరాదు నినాదంతో ర్యాలీ నిర్వహించారు.


ఈ సందర్భంగా మండల వైద్యాధికారి ప్రియాంక రెడ్డి, శాంతి, డాక్టర్ భార్గవి మాట్లాడుతూ నివాస ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకొని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శారద, ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, ఏపీహెచ్ఓ అబ్దుల్ గఫార్, హెల్త్ డిక్టేటర్ హాసన్ బేగ్, ఆశ వర్కర్లు నాగేంద్రమ్మ, రమణమ్మ, వెంకటలక్ష్మి, దేవి, పుష్పావతి, రమాదేవి, హెల్త్ అసిస్టెంట్ రామాంజనేయులు, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూరు :** సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ భావన కోరారు. బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు ఎంఎల్‌హెచ్‌పి లు ఆశ వర్కర్లతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు.

'జగనన్న సురక్ష'ను సద్వినియోగం చేసుకోండి

(5వ పేజీ తరువాయి...) సర్టిఫికెట్లను ఎంపీడీవో శివరామయ్య ,యాగంటి దేవస్థానం చైర్మన్ తోట బుచ్చిరెడ్డిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ రాఘవేంద్ర, వైసిపి నాయకులు బత్తుల రామ్మోహన్ రెడ్డి, బండి జగదీశ్వర రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వాలంటరీలు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** మండలంలోని పేరాయి పల్లె, గోపాలపురం గ్రామ సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం ఎంపీడీవో మహబూబ్ ఖాన్ అధ్యక్షతన జరిగింది. ఆయా గ్రామాల సర్పంచుల చేతుల మీదుగా కుల, నివాస, ఆదాయ సర్టిఫికెట్లను అందజేశారు. డిప్యూటీ తాహసిల్దార్ రాజీవ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరసింహ, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **సంజామల :** మండలంలోని ఆకుమల్ల గ్రామంలో జరిగిన జగనన్న సురక్షలో తహాశీల్దార్ మల్లికార్జునరావు, ఎంపీడీవో నాగ కుమార్, ఏవో సుధాకర్ రెడ్డిలు సరిఫికెట్లు పంపిణీ చేశారు. వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు. **రుద్రవరం :** మండలంలోని ఆలమూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు కుల, ఆదాయ, జనన , మరణ తదితర సర్టిఫికెట్లను సర్పంచి పాణ్యం లక్ష్మీదేవి పంపిణీ చేశారు. తహశీల్దార్ రవీందర్ ప్రసాద్, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఎఒ శ్రీకృష్ణ, మండల జెసిఎస్ చైర్మన్ పాణ్యం నాగేష్, ఎంపీటీసీ మీరంబి, పంచాయతీ కార్యదర్శి పాములేటి, వీఆర్వో మల్లేష్ప, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** పట్టణంలోని ఎస్పీజీ పాలెం, కిషన్ సింగ్ వీధి పరిధిలోని సచివాలయాలలో, కరివేన గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పాల్గొన్నారు. 11 రకాల పత్రాలను నేరుగా లబ్ధిదారులకు అందజేశారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఆసియా, కమిషనర్ శ్రీనివాస్ రావు, తాసిల్దార్ ఉమారాణి, జడ్పిటిసి శివశంకర్ రెడ్డి, ఎంపీపీ నల్లకాల తిరుపాలమ్మ, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలస్వామి, మండల అధ్యక్షులు రాజా మోహన్ రెడ్డి, ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు సయ్యద్మీర్, నాయకులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** బి కోడూరు గ్రామంలో సర్పంచ్ నల్లబోతుల రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్ర పాణి రెడ్డి పాల్గొని 645 మందికి కుల, ఆదాయ, తదితర ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఎంపిపి చిన్న సంజీవరెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ ముడి మేళ పుల్లారెడ్డి, వైసిపి కన్వీనర్ బారెడ్డి శ్రీనివాసరెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు మధు రెడ్డి, తాసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో వాసుదేవ గుప్తా తదితరులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** మండలంలోని సంకిరేణిపల్లె గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ పాల్గొని సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేశారు. తహశీల్దార్ భారతి, ఎంఈఓ సుభాన్, ఏపీవో మద్దిలేటి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **ప్యాపిలి :** 3, 4 సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమంలో జడ్పీటీసీ బోరెడ్డి శ్రీ రామరెడ్డి, వ్యవసాయ మండల చైర్మన్ మెట్టు వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. తహసీల్దార్ చంద్ర శేఖర్ వర్మ, ఇంచార్జి ఎంపీడిఓ బాలకృష్ణ, డీటీ మారుతీ, సొసైటీ చైర్మన్ బోరెడ్డి రాము, రాజా మురళి, చిన్న రామాంజి, ఈ ఓ శివకుమార్ గౌడ్ పాల్గొన్నారు. **బేతంచెర్ల:** మండలంలోని ఎంబాయి, గోరుమానుకొండ, తదితర గ్రామాలలో గ్రామా సర్పంచ్ యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి నాగభూషణం రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు బాబు రెడ్డి మాట్లాడారు. సర్పంచులు యుగంధర్ రెడ్డి, కోడె వెంకటేశ్వర్లు, వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు మురళీకష్ణ, తిరుమలేశ్వర్ రెడ్డి, ఎద్దులన్న, మద్దిలేటి, రామనాయుడు పాల్గొన్నారు. **వెలుగోడు:** మండలంలోని బోయ రేవుల గ్రామంలో 11 రకాల సరిఫికెట్లను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తహాశీల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీవో అమానుల్లా, ఇ ఓ ఆర్ డి వెంకటరెడ్డి, హౌసింగ్ ఏఈ శ్రీను , ఏఈపిఆర్ శ్రీనివాసులు, నాయకులు శిల్పా భువనేశ్వర రెడ్డి, దేశం తిరుపం రెడ్డి, అంబాల ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ రమేష్, బోయరేవుల ముంతల భాస్కర్ రెడ్డి, రమణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు. **డోన్ :** డోన్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కురుకుంద నగర్, పాతపేట సచివాలయంలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ పాల్గొని మాట్లాడారు. లబ్ధిదారులకు ఉచితంగా సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్‌లు కొత్రికె హరికిషన్, ఎస్ఎండి జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్‌లు పూజారి వెంకటేశ్వరమ్మ, బత్తిన శివలక్ష్మి,బద్దల సుబ్బలక్ష్మి, కురుకుంద పద్మావతమ్మ తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు:** పాములపాడులో తాసిల్దార్ రత్న రాధిక, ఎంపీడీవో గోపికృష్ణ, ఈఓఆర్డి నాయుడు, సర్పంచ్ మేకల భాగ్యమ్మ ప్రజలకు 11 రకాల సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఏపీవో విమలమ్మ, కో ఆప్షన్ నెంబర్ ముర్తు జావలి, చౌడయ్య, రాజశేఖర్ పాల్గొన్నారు. **చాగలమర్రి :** పట్టణంలోని 3వ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ తులసమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపిపి రామిశెట్టి వీరభద్రుడు పాల్గొని మాట్లాడారు. వైస్ ఎంపిపి రఫి, తహసీల్దారు సుభద్రమ్మ, ఎంపీడీవో మహబూబ్ దౌలా,డిటి విజయ్ కుమార్,ఈఓఆర్‌డి సుదర్శన్ రావు పాల్గొన్నారు. **నందికొట్కూరు:** మున్సిపాలిటీ పరిధిలోని 3,4వ సచివాలయం పరిధిలోని కెవిఆర్ గార్డెన్స్‌లో నందు కమిషనర్ పి.కిషోర్, మేనేజర్ మంజునాథ గౌడ్,ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, సచివాలయ జె.సి.యస్ కన్వీనర్ అబూబక్కర్, కౌన్సిలర్‌లు పి.చాంద్ బాష, బోయ జయమ్మ, షేక్ రేష్మా నాయబ్ పాల్గొని సర్టిఫికెట్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.



ఆత్మూరులో జరిగిన కార్యక్రమాల్లో పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి



వెలుగోడు: పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి



డోన్ : మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్